# రైతురాజ్యం కావాలా.. రాబందుల రాజ్యం కావాలా?

- ప్రజలరా మీరే ఆలోచించాలి
- బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి
- కారు గుర్తుపై ఓటు వేయాలి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర, నవంబర్ 3: 'తెలంగాణలో రైతు రాజ్యం కావాలా..? రాబందుల రాజ్యం కావాలా..? పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులు మళ్లీ టార్చిలైట్లు పట్టుకుని పొలాల కాడికి వెళ్లే దుస్థితి వస్తుంది. బీజేపీకి ఓటు వేస్తే కుల, మత రాజకీయాలు తప్ప అభివృద్ధి ఉండదు. ఏది కావాలో ప్రజలే ఆలోచించుకోవాలి' అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమ పార్టీ అని, కాంగ్రెస్ స్కాముల పార్టీ అని, బీజేపీ మత రాజకీయాల పార్టీ అని స్పష్టం చేశారు. నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి రైతు రాజ్యానికి జై కొట్టాలని పిలుపునిచ్చారు. గంగాధర మండలంలోని ఇస్లాంపూర్, కొండాయపల్లి, వెంకటాయపల్లి గ్రామాల్లో శుక్రవారం రవిశంకర్ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయాచోట్ల సర్పంచులు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రవిశంకర్ గ్రామాల్లో ర్యాలీ తీసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కర్ణాటక దుస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ ఐదు గ్యారెంటీలను అమలు చేయలేక ఆ పార్టీ చేతులెత్తేసిందని, తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో వస్తున్న ఆ పార్టీని నమ్మవద్దని కోరారు. ఎన్నికలప్పుడు వచ్చే నాయకులను నమ్మవద్దని, నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఆయాచోట్ల ప్రచారంలో ఎంపీపీ శ్రీరాం మధుకర్, ఆర్బీఎస్ మండల కో-ఆర్డినేటర్ పుల్కం గంగన్న, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, సర్పంచులు వడ్లూరి అనిత ఆదిమల్లు, శ్రీమల్ల మేఘరాజు, ఆముదాల వెంకటమ్మ, మడ్లపెల్లి గంగాధర్, జోగు లక్ష్మీరాజ పొట్టల కనకయ్య, ఎండీ నజీర్, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆముదాల రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా

చొప్పదండి, నవంబర్ 3: స్థానికుడినైన తనను మరోసారి ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ కోరారు. మండల కేంద్రంలోని వర్తక, వ్యాపార సంఘ భవనంలో వర్తక వ్యాపార సంఘం నాయకులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో చేనేత కార్మికులను సరిగ్గా పట్టించుకోకపోవడంతో రోజుకొక చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు ఉండేవని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు రైతు బీమా తరహాలో చేనేత బీమా సౌకర్యాన్ని కల్పించి చేనేత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దని, అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



చొప్పదండి: పట్టణంలోని 8వ వార్డులో ప్రచారం చేస్తున్న యువకులు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 3: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో బడుగు, బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేలా ఉందని పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ సతీమణి దీవెన పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె మండల నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దీవెన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. అలాగే, బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మండల కేంద్రంతో పాటు గుండి, రామడుగు, వెంకట్రావుపల్లె, మోతె, గోలి రామయ్యపల్లి, కొరటపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత-లక్ష్మణ్, జడ్పీటీసీ మార్కొండ లక్ష్మీకిష్టా రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మురళీకృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, దాసరి రాజేందర్ రెడ్డి, పూడూరు మల్లేశం, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 3: చొప్పదండి పట్టణంలోని 8వ వార్డులో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి ఆధ్వర్యంలో యువకులు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో బత్తిని సంపత్, మారు తిరుపతిరెడ్డి, నూనె సంజీవ్, భూంరెడ్డి, శివరామకృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

గంగాధర, నవంబర్ 3 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూపర్‌వైజింగ్ అధికారి నిర్మల సూచించారు. కురిక్యాల సింగిల్ విండో ఆధ్వర్యంలో కొండన్నపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజింగ్ అధికారి నిర్మల మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. సింగిల్ విండో సీఈవో ప్రభాకర్, సెంటర్ ఇన్‌చార్జి విక్రమ్, రైతులు కూస కనకరాజు, మామిడి అశోక్, తౌర్రికొండ కిషన్, రేండ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 4: చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ మల్లేశం, సూపర్‌వైజర్ శ్రావణ్ కుమార్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగావు, సహకార సంఘం సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి, మిల్లర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేశ్, హమాలీలు రైతులు పాల్గొన్నారు. అలాగే, ఆర్నకొండ సహకార సంఘం పరిధిలోని ఆర్నకొండ, రాగంపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సంఘం కార్యదర్శి చీకటి కుమారస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు విభాగం సభ్యులు సత్యరెడ్డి, తిరుపతి రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గంటల విద్యాసాగర్ రెడ్డి, కుక్కల మల్లయ్య, హమాలీ సంఘం అధ్యక్షుడు అమరగొండ గంగయ్య, మురళి, సహకార సంఘం సిబ్బంది రవి, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



చొప్పదండి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెటింగ్ అధికారి

చొప్పదండి (రామడుగు), నవంబర్ 3: రామడుగు మండలం వెలిచాల, గోపాల్‌రావుపేట మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార శాఖ నోడల్ అధికారి ఎండీ జలాలొద్దీన్ అక్బర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ రాజేశం, పాక్స్ సెక్రటరీ మల్లేశం, సెంటర్ ఇన్‌చార్జులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## సుంకెకు మద్దతుగా ఎన్ఆర్ఐల ప్రచారం



ఎమ్మెల్యే రవిశంకర్‌తో లక్ష్మారెడ్డి-రజిత దంపతులు

గంగాధర, నవంబర్ 3: మండలంలోని ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన బొల్లాడి లక్ష్మారెడ్డి-రజిత దంపతులు పదేళ్లుగా ఆస్ట్రేలియా దేశంలో ఉంటున్నారు. లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ ఆస్ట్రేలియా ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నాడు. కాగా, బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేయడానికి ఇస్లాంపూర్‌కు వచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు నెల పాటు చొప్పదండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని తెలిపారు. కాగా, ఇస్లాంపూర్‌లో ఎమ్మెల్యే రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

గంగాధర, నవంబర్ 3: వేములవాడకు చెందిన ఆవును భాస్కర్ గత నెల 27న తన సెల్ ఫోన్‌ను మండలంలోని ర్యాలపల్లిలో పోగొట్టుకుని గంగాధర పోలీస్ సేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా, వివరాలను సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసి పోలీసులు విచారణ చేశారు. ఫోన్ ఐయంఈఐ నంబర్ ద్వారా మొబైల్‌ను బ్లాక్ చేశారు. ఫోన్ దొరికిన వ్యక్తి సిమ్ కార్డు వేయడంతో వివరాలు గంగాధర పోలీస్ స్టేషన్‌కు చేరాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని శుక్రవారం గంగాధర పోలీస్ స్టేషన్‌లో బాధితుడు భాస్కర్‌కు అందజేసినట్లు ఎస్ఐ అభిలాష్ తెలిపారు. ఫోన్ అందజేసిన పోలీసులకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

గంగాధర, నవంబర్ 3: కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని న్యాలకొండన్నపల్లికి చెందిన నిమ్మనవేణి కొమురయ్య ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం సర్పంచ్ రేండ్ల జమున-శ్రీనివాస్ పరామర్శించి, రూ.5 వేల నగదు, 50 కిలోల బియ్యం అందజేశారు. ఇక్కడ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, విజేందర్‌రెడ్డి, దామోదర్ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

గంగాధర, నవంబర్ 3: గంగాధర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సామంతుల శ్రీనివాస్ మాతృమూర్తి రాజవ్వ ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు పరామర్శించారు. ఇక్కడ కాచిరెడ్డిపల్లి సర్పంచ్ జోగు లక్ష్మీరాజం, ఇస్లాంపూర్ వీడీసీ చైర్మన్ వడ్లూరి ఆదిమల్లు తదితరులున్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలి

చొప్పదండి, నవంబర్ 3: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ రవీందర్ పేర్కొన్నారు. మండలంలోని ఆర్నకొండలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉపేంద్రాచారి, రామడుగు, గంగాధర ఎస్ఐలు, బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి వంగడాల పరిశీలన

చొప్పదండి, నవంబర్ 3: మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన లంక దిలీప్ తన పొలంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు తయారు చేసిన చిరుసంచి వరి విత్తనాలు సాగు చేశారు. కాగా, వరి పంటను శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ సీనియర్ సైంటిస్ట్ డా. సతీశ్ చంద్ర, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలాస, జగిత్యాల సీనియర్ సైంటిస్ట్ డా. శ్రీనివాస్, సైంటిస్ట్ డా. గౌన్యనాయక్, వ్యవసాయ పరిశోధన స్థానం, కునారం సీనియర్ సైంటిస్ట్ డా. శ్రీధర్ సిద్ధి, జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థి ప్రతిభ



వంశీకను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

చొప్పదండి (రామడుగు), నవంబర్ 3: మండలంలోని గోపాల్ రావుపేట అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థి వడ్లూరి వంశీక రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వంశీకను అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.